Telangana Cabinet ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.05.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతోంది.
2. భూటకపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీరామారావు ఆరోపించారు.
3. పాఠశాలల రుసుములను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం వెల్లడించారు.
4. ఢిల్లీ మద్య విధాన ఆరోపణల కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ రిమాండ్ ను రౌజ్ ఎవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం జూన్ 3 వరకు పొడిగించింది.

తెలంగాణ కేబినేట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరుగుతోంది. అత్యవసర అంశాలపైనే చర్చించాలన్న షరతు విధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం

మంత్రిమండలి సమావేశానికి అనుమతి ఇచ్చిన నేపద్యంలో  మంత్రి మండలి పలు అంశాలను చర్చిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్త విద్యా సంవత్సరం,ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక, రైతు రుణమాఫి తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

Bhadradri Kothagudem - కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర ఏళ్లలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఇంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చామని ఎవరైనా నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కె. తారకరామారావు  కాంగ్రెస్, బిజెపి లను సవాల్ చేసారు.  ఈరోజు కొత్తగూడెం లో జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన.. తమ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. డిసెంబర్ 9న రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని తెలిపారు.   6 గ్యారెంటీల్లో 5 అమలు చేశామని ముఖ్యమంత్రి  అబద్దాలు చెపుతున్నారని  విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళల ఖాతాల్లో 2500 ఇప్పటికే జమ చేశామని చెబుతున్న మాటలు కూడా వాస్తవం కాదని తారకరామారావు తెలిపారు.

PTC Bhadradri Kothagudem

హరీష్

బి.ఆర్.ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యాధి నిర్ధారణ కేంద్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే కుప్ప  కూలిపోయాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించేందుకు వీటిని ఏర్పాటు చేశామన్నారు. వ్యాధి నిర్ధారణ కేంద్రాల వైద్యులు, ఇతర సిబ్బంది వేతనాలు ఆలస్యం కావడం గురించి ప్రస్తావిస్తూ... కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం వల్ల లక్షలాదిమంది పేదలపై ఆర్థిక భారం పడుతున్నదని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ కేంద్ర సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించని దుస్థితి నెలకొందని, ఇది ప్రజారోగ్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని నిందించారు. వెంటనే సిబ్బంది వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పి.ఎస్

ఈ సెట్

తెలంగాణ ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశపరీక్ష ఈ సెట్ ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్. లింబాద్రి ఈరోజు ప్రకటించారు. 95 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

పి.ఎస్

ఎన్ వి ఎస్ ప్రభాకర్

తెలంగాణలో రేవంత్ రెడ్డి  ప్రభుత్వం అధికారం చేపట్టి  ఆరు నెలలు తిరగకముందే 12,905 కోట్ల రూపాయల కొత్తగా అప్పు చేసిందని .FRBM పరిమితి గరిష్ట స్థాయికి చేరుకుందని బిజెపి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. ఈరోజు ఆయన ఢిల్లీలో కేంద్ర

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. తెలంగాణలో బిజెపికి 10 స్థానాలు దక్కుతాయని ఆయన నిర్మలకు తెలిపారు.

పి.ఎన్

విఎస్ డి

కిరిగిజిస్తాన్ రాజధాని బిష్ కేక్ లో మూకుమ్మడి హింసా ఘటనల నేపధ్యంలో అక్కడ వున్న మన విద్యార్థుల భద్రతా పట్ల విద్యార్థి సేవాదళ్ ఆందోళన వ్యక్తం చేసింది. వారిని తక్షణం మన దేశం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని సేవాదళ్ జాతీయ అధ్యక్షుడు మీర్ ఖుర్రం అలీ – కేంద్ర హోం శాఖకు రాసిన లేకలో కోరారు.

కాంగ్రెస్

దేశ వ్యాప్తంగా  కాంగ్రెస్ గాలి  వీస్తున్నదని, పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమితో పాటుగా కాంగ్రెస్ భారీ స్థానాల్లో విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ పూర్వ పార్లమెంటు సభ్యుడు వి.హనుమంతరావు చెప్పారు. గాంధీ భవన్ లోఈరోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తాను ఉత్తరప్రదేశ్ లో పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్నానని చెప్పారు. గాంధీ కుటుంబం మాత్రమే దేశ ప్రజలకు భరోసా కల్పిస్తుందని, రాహుల్ గాంధీ చెప్పారని హనుమంతరావు అన్నారు.

పిఎన్

కవిత

ఢిల్లీ మద్య విధాన కుంభకోణం కేసులో బిఆర్ఎస్ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ రిమాండ్ ను రౌజ్ ఎవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం పొడిగించింది. కవిత రిమాండ్ ను జూన్ 3 వరకు పొడిగిస్తూ న్యాయమూర్తి కావేరి బవేజా ఆదేశాలిచ్చారు. ఆమెను అధికారులు వర్చువల్ పద్ధతిలో న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

డెస్క్

ఫీ రెగ్యులేషన్

రాష్ట్రంలో పాఠశాలల్లో రుసుముల క్రమబద్ధీకరణ, అందరికీ  నాణ్యమైన విద్య అందించేందుకు స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిటీ పేరుతో ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తున్న  ప్రైవేటు పాఠశాలల్లో విద్య ఖరీదైపోవడం, కొన్ని పాఠశాలల్లో ఏటా 10 నుంచి 30  శాతం రుసుము పెంచడం వల్ల తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతున్న నేపధ్యంలో ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. తెలంగాణ ఫీజుల క్రమబద్ధీకరణ సంఘం టీఎఎఫ్ఆర్సీ తరహాలోనే కొత్త కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటారు. దీనికోసం ఒక చట్టం తీసుకురావాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని సమాచారం. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ నిబంధనలు అమలు లోకి వస్తాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వేంకటేశం చెప్పారు.

– పిఎస్

ఫిష్ మెడిసిన్

ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా జూన్ 8వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆస్తమా రోగులకు బత్తిన కుటుంబం చేప మందు పంపిణీ చేస్తుంది. 8వ తేదీ మృగశిర కార్తె సందర్భంగా బత్తిన కుటుంబ సభ్యులు దూద్ బౌలిలోని నివాసంలో ప్రత్యేక పూజ చేసిన అనంతరం, వారి పూర్వీకుల సంప్రదాయాన్ని పాటిస్తూ, ఎగ్జిబిషన్ మైదానంలో చేప మందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు.

– పిఎన్

జనగామ – పోస్టల్ బ్యాలెట్

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగ పట్టభద్రులు ఈ నెల 25లోగా ఫారమ్ 12 పూర్తి చేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ఈరోజు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల నిర్వహణ కోసం భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

పిటీసి,జనగామ జిల్లా.

SANGAREDDY. రిప్రెజంటెడ్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. తడిసిన ధాన్యం తేమశాతం 20 వరకు ఉన్నప్పటికీ

కూడా కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కాటాల వ్యయం రైతులే చెల్లిస్తున్నందున, ధాన్యం డబ్బులతో పాటు హమాలి డబ్బులు కూడా రైతుల ఖాతాలో వేయాలని సూచించారు.

పి.టి.సి. సంగారెడ్డి

SANGAREDDY బెస్ట్ అవైలబుల్

వచ్చే విద్యా సంవత్సరం  లో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద  3, 5, 8వ తరగతులలో చేరగోరే సంగారెడ్డి జిల్లాకు చెందిన  గిరిజన విద్యార్థులు వచ్చే నెల 6వ తేదీ వరకు కలెక్టరేట్ లోని గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే నెల 12న కలెక్టరేట్లో డ్రా , లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. 18, 24వ తేదీలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాల్లో  ప్రవేశం కల్పిస్తారు.

SANGAREDDY. PTC.

ఏసిబి

ఒకవ్యక్తి నుంచి 35వేల రూపాయల లంచం అడిగి తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్ లను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ చేసారు. బహదూర్ పురా ప్రాంతంలోని తాడ్బన్ కు చెందిన మహమ్మద్ బర్కత్ అలీ నుంచి  రంగారెడ్డి

జిల్లా నానాజ్ పుర్ గ్రామ పంచాయతి కార్యదర్శి రాధికారెడ్డి అదే కార్యాలయం బిల్ కలెక్టర్ బాల్ రాజ్ ద్వారా లంచం తీసుకుంటుండగా ఈరోజు అధికారులు పట్టుకున్నారు.

పిఎన్

డి ఆర్ ఎఫ్

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక వర్షాల  వల్ల కలుగుతున్న ఇబ్బందులను తీర్చేందుకు మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ వివిధ ప్రాంతాలలో తక్షణ స్పందన దళాలను, విపత్తు స్పందన దళాలను నియమించింది. డిఆర్ ఎఫ్ బృందాలకు గత 24 గంటల్లో 21 ఫిర్యాదులు అందాయని, అన్ని సమస్యలు పరిష్కరించడం జరిగిందని జిహెచ్ఎంసి తెలిపింది.

– పిఎన్

Suryapet ఎమ్మెల్సీ

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా కరెంటు కోతలు, ఎండిన పంటలు, కాలిపోయిన మోటార్లు కనిపిస్తున్నాయని బిజెపి నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం మినహా ఏ హామీని నెరవేర్చలేదని తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడలో ఈరోజు ఆయన  నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల

ప్రచారం చేసారు. తమ పార్టీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి కి ఓటు వేయాలని రాజేందర్ కోరారు. పార్టీ నాయకులు బిబీ పాటిల్ శానంపూడి సైదిరెడ్డి ప్రచారంలో కూడా పాల్గొన్నారు.

పి.టి.సి. సూర్యాపేట

కామారెడ్డి- ఇంటర్

కామారెడ్డి జిల్లా లో  ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలు, ప్రశాంత వాతావరణంలో  పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. అధికారులు వెంటనే ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు  వంటి  సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రధమ,ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలకు 10,511 మంది విద్యార్థులు  హాజరు అవుతారు.   ఇందుకోసం 29  కేంద్రాలు ఏర్పాటు చేసారు.

పి టి సి రాజన్న సిరిసిల్ల జిల్లా

ఎస్సీ

కేంద్రప్రభుత్వం ఐపిసి, సిఆర్పీసీ, ఎవిడెన్స్ ఆక్ట్ ల స్థానంలో ఇటీవల తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ఈరోజు తిరస్కరించింది. జస్టిస్ బేలా ఎమ్ త్రివేది నేతృత్వంలోని వేకేషన్ బెంచ్ అభ్యర్ధనను తిరస్కరిస్తున్నట్లు పిటిషనర్ కు తెలిపింది. పిటిషన్ ను చాలా నిర్లక్ష్యంగా దాఖలు చేసారని ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిత్తల్ అన్నారు.

పిఎన్